بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 25.03.2022 (Telugu)**

# మసీహ్ మౌవూద్ దినోత్సవము సందర్భంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పవిత్ర జీవిత చరిత్ర గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) తెలిపిన కొన్ని సంఘటనల విశ్వాసభరిత ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 25.03.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి. రెండు రోజుల క్రితం మార్చి 23వ తేదీ వుండెను. ఈ రోజును అహ్మదియ్యహ్ జమాఅత్‌లో మసీహ్ మౌవూద్ దినోత్సవముగా జరుపుకుంటాము. ఇదే రోజున హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మొదటి బైఅత్ స్వీకరించిరి. ఈ రోజు సభలు కూడ నిర్వహించబడు తాయి. వాటిలో వారి (అ) ప్రకటనలు, వారి (అ) ఆగమన అవసరము, భవిష్యవాణీలు, వారి (అ) జీవిత చరిత్రలోని వివిధ కోణాలను ప్రస్తావించడం జరుగుతుంది. కాలానికి అనుగుణంగా తమ ఆగమనము గురించి తెలుపుతు ఒక సందర్భమున హుజూర్ (అ) ఇట్లు ఉపదేశించారు. ఈ కాలములో అల్లాహ్ తఆలా చాలా పెద్ద అనుగ్రహము చేశాడు. తమ ధర్మము అనగా ఇస్లాం ధర్మము, హజ్రత్ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను బలపరుస్తు పౌరుషం చూపిస్తు మీలో మాట్లాడుతున్న మనిషిని పంపెను. తద్వారా అతడు ఈ కాంతిని ప్రజలకు అందించును. కుడి ఎడమ నలు వైపుల ఇస్లాంనే అంతము చేయడానికి సర్వ జాతులు నిమగ్నమై వున్నాయి. అల్లాహ్ తఆలా పౌరుషం ఉప్పొంగనిచో اِنَّا لَہٗ لَحٰفِظُوۡنَ అనగా నిశ్చయముగా మేమే దానిని రక్షింతుము అను వాగ్దానము లేకున్నచో నిశ్చయముగా నేడు ఇస్లాం ప్రపంచంలో నామరూపాల్లేకుండా పోయేది. కాని ఇలా జరగడానికి వీలు లేదు. ఎందుకనగా అల్లాహ్ తఆలా రహస్య హస్తము దీనిని రక్షింస్తుంది.

వారు (అ) తమ దావా తర్వాత ఎలా అల్లాహ్ తఆలా సహాయ సహకారాలు వారికి తోడుగా వున్నాయో ఇట్లు తెలిపిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ప్రస్తావించిన కొన్ని విషయములను ఇప్పుడు నేను ప్రస్తావింతును. వీటిని వారు (రజి) నేరుగా చూశారు లేదా ప్రత్యక్ష్యంగా విన్నారు. ఈ విషయములు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సత్యమును తెలుపడంతో పాటు మనకు మన సంస్కరణ, విశ్వాసమును దృఢపరచుకొను వైపు కూడ సూచించును.

సందేశహరుల వ్యతిరేకులు ప్రవక్తల గురించి ఎల్లప్పుడు అలవాటుగా ఒక విషయం చెప్తుంటారు. అనగా సందేశహరులు చెప్పే విజ్ఞాన విషయములను వారికి ఇతరులు నేర్పుతారు. తుదకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీద కూడ పవిత్ర ఖుర్‌ఆన్ గురించి నవూజుబిల్లాహ్ ఇదే

విమర్శ చేయబడెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. వ్యతిరేక పత్రికలు ఈ విధంగాను ప్రచురించినవి. మౌల్వీ చరాఘ్ అలీ గారు హైద్రాబాద్ నివాసులు ఈ వ్యాసములను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు వ్రాసి పంపే వారు. వాటిని వారు (అ) బరాహీనె అహ్మదియ్యహ్‌లో ముద్రించేవారు. మౌల్వీ చరాఘ్ అలీ గారికి ఏమైనదో ఏమో వారికి తోచిన ప్రతి మంచి విషయమును వ్రాసి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు పంపిస్తారు. మిగిలిన సాధారణ విషయములు తమ దగ్గర వుంచుకుంటారు. అసలు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు వ్యాసములు వ్రాసి పంపవలసిన అవసరము వారికి ఎందుకు వచ్చినది. పంపినను ఉత్తమ విషయములు తమ దగ్గర వుంచుకొని మిగిలినవి సాధారణ విషయములు ఇతరులకు పంపించినను బాగుండును.

వ్యతిరేకుల అల్లరి, వ్యతిరేకతను ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రకటన చేసినప్పుడు వారి (అ), వారి (అ)ను విశ్వసించేవారి పిరిస్థితి బాహ్యంగా చాలా బలహీనంగా వుండెను. వివిధ రకాలుగా ప్రజలను మౌల్వీలు రెచ్చగొట్టేవారు.

ఇంకా వ్యతిరేకత గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రతిస్పందన ఎలా వుండేదో తెలుపుతు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు ప్రస్తావించారు. నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)తో చాలా సార్లు విన్నాను. ప్రజలు దూషించినప్పుడు వారు తమ అంతమును ఎందుకు చెడగొట్టుకుంటున్నారని కూడ వారికి బాధ కలుగుతుంది. దూషించనప్పుడు కూడ బాధ కలుగుతుంది. ఎందుకనగా వ్యతిరేకత ఏదురుకానిదే జమాఅత్ అభివృద్ధి చెందదు. దూషించినందుకు, వ్యతిరేకత వలన జమాఅత్ సందేశము వ్యాపిస్తుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనేవారు. మమ్ములను దూషించినప్పుడు మాకు ఆనందము కలుగుతుంది. అందుకే విమర్శలు లేదా ప్రజలు దూషించినప్పుడు బాధ పడకూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పంజాబీలోని ఒక సామెత చెప్పేవారు. "ఊంట్ అడాందే ఈ లదే జాందే' అనగా ఒంటె మొత్తుకుంటుంది, కాని యజమాని దానిపై చెయ్యి నుమురుతు వస్తువులను మోపుతాడు. ప్రజలు ఏమన్నా మీరు మాత్రం మృదువు, ప్రేమతో వ్యవహరించండని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఉపదేశించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రకటన చేసినప్పుడు వారిని విశ్వసించేవారు చాలా తక్కువ సంఖ్యలో వుండిరి. ఆథమ్‌ను వారు ఎదుర్కొనినప్పుడు ప్రజలకు పరీక్ష ఎదురయ్యెను. లేఖ్రామ్‌తో పోటీ పడ్డప్పుడు హిందువులలో వారి (కి) విరుద్ధంగా చాలా ఉద్రేకము ఏర్పడెను. మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ తీర్పులు, డాక్టర్ అబ్దుల్ హకీమ్ మార్గభ్రష్టుబైనప్పుడు కూడ జమాఅత్‌పై చాలా కష్టములు వచ్చెను. కాని అల్లాహ్ తఆలా ఆయా కుట్రలన్నిటిని అంతమొందించుటకు తగిన ఏర్పాట్లు చేసెను. కనుక ఆయా కుట్రలు జమాఅత్‌ను నాశనం చేసే బదులు దాని ప్రగతికి, గౌరవమునకు కారణమయ్యెను.

వ్యతిరేకత గురించి ఒక ఉపన్యాసములో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. ఎవరైనా ఒకరు వ్యితిరేక పదాలు విన్నప్పుడు వీరు ఎంతటి దుష్టులని అతడు లోతుగా తెలుసుకొనుటకు ప్రయత్నిస్తాడు, నేను కూడ వెళ్లి చూడాలని భావిస్తాడు. నాకు చెప్పబడిన విషయములు వేరే కాగా ఇక్కడ నేను చూసిన విషయములు వేరే వున్నట్లు అతడు చూసి ఆశ్చర్యానికి గురైతాడు. తద్వారా అతడు సన్మార్గమును పొందుతాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సమావేశములో ఒకసారి రామ్‌పూర్ నుండి ఒకరు వచ్చిరి. వారిట్లు తెలిపిరి. నేను బైఅత్ చేయుటకు మౌల్వీ సనావుల్లాహ్ గారే కారకులైనారు. నేను వారి పుస్తకములలో మీ (అ)రు వ్యతిరేకమైన విషయములను చదివినాను. సూచనలు చూచుటకు

నేను మీ (అ) పుస్తకములను చూశాను. వారు (అ) వ్రాసిన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవము, గొప్పతనము ప్రజల హృదయములలో లేనే లేదు.

సందేశహరులు ఎందుకు కఠినముగా వ్యవహరిస్తారు? దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. సందేశహరుల కఠినత్వము తమ స్వంతానికి కాదు. అల్లాహ్ తఆలా స్థాయిని స్థాపించుటకు వారు కఠినత్వము, పౌరుషం చూపిస్తారు. తమ ఉనికి కొరకు పూర్తిగా నిరాడంబరత చూపిస్తారు. ఒకసారి లాహోర్‌లోని ఒక వీధిలో ఎవరో ఒకరు వారి (అ)ని నెట్టివేయగా వారు (అ) పడిపోయిరి. హుజూర్ (అ) అనుచరులు ఆగ్రహానికి లోనై, అతనిని దండించుటకు సిద్ధమైరి. కాని వారు (అ) ఇట్లనిరి. ఇతడు తన ఉద్రేకములో సత్యమును బలపర్చుటకు ఇలా చేశాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి. మా కాలములో మొత్తం గౌరవమును అల్లాహ్ తఆలా మనతో జోడించెను. ఇప్పుడు మన అభిమానులు లేదా మన వ్యతిరేకులు గౌరవము పొందెదరు. మౌల్వీ సనావుల్లాహ్ గారిని చూడండి. వారు ఏదో పెద్ద మౌల్వీ కాదు. వారి లాంటి వేలాది మౌల్వీలు పంజాబ్, భారత దేశములో లభిస్తారు. వారికి గౌరవము దక్కినదంటే మన వ్యతిరేకత వల్లనే దక్కింది. హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేడు కూడ మనము చూస్తున్నాము. మౌల్వీలకు ఆదాయము లభిస్తుందంటే లేదా పదవి లభించిందంటే అహ్మదియ్యత్ వ్యతిరేకత వల్లనే లభించినది. ఇప్పుడైతే రాజకీయ నాయకులు కూడ అహ్మదియ్యత్ వ్యతిరేకతతో తమ రాజకీయ లబ్ది పొందుటకు ప్రయత్నిస్తున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు విరుద్ధంగా కుట్రలు కూడ చేయబడినవి. హత్యా ప్రయత్నముల వాజ్యములు మోపబడినవి. హత్యా ప్రయత్న వాజ్యములో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)నకు వ్యతిరేకంగా సాక్ష్యము ఇచ్చుటకు న్యాయస్థానములో మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ హాజరైరి. న్యాయస్థానములో మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ ఘోర అవమానానికి గురైరి. క్రైస్తవులతో ఒక సారి హుజూర్ (అ) గారు ఒక చర్చలో పాల్గొనిరి. అది జంగె ముఖద్దస్ నామముతో ఖ్యాతి గడించినది. ఇందులో క్రైస్తవులు కొందరు కుంటివాళ్లు, వికలాంగులు, అంధులు, చెవిటివారైన చాలా మంది తీసుకొని వచ్చి, ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ నాస్రీ (అ) ఇటువంటి వారికి స్వస్థత ప్రసాదించేవారు. మీరు వారి పోలికలతో అవతరించారని మీరు ప్రకటిస్తున్నారు. కావున మీరు వీరికి స్వస్థత కల్పించండి. హుజూర్ (అ) ఎలాంటి సంకోచానికి గురి కాకుండా ఇట్లనిరి. ఇస్లామీయ బోధనల ప్రకారము మేము ఇటువంటి అంధులను, చెవిటివారిని మంచిగా చేయము. మా నాయకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం చూపించిన మహిమలను మాత్రమే నేను చూపింగలను. కాని ఇటువంటి మహిమలను మీ గ్రంధము ప్రకారము ఇసుమంత విశ్వాసమున్న ప్రతి క్రైస్తవుడు హజ్రత్ మసీహ్ నాస్రి చూపించిన మహిమలను చూపగలడని స్పష్టమైనది. ఇప్పుడు ఇక్కడ ఈ చెవిటి వారు, వికాలంగులు, అంధులున్నారు మీలో ఇసుమంత విశ్వాసమున్నను మీరు వీరికి స్వస్థత కల్పించి చూడండి. ఇంకా ఇట్లనిరి. అల్లాహ్ తఆలా తమ సమీపులకు ఎల్లప్పుడు గౌరవము ప్రసాదిస్తాడు. వారికి ఎటువంటి గొప్ప గొప్ప సమాధానములు తెలుపుతాడనగా ఫలితముగా శత్రువులు మొత్తం ఆశ్చర్యానికి గురవుతారు.

ఒక వ్యక్తి హుజూర్ (అ) వద్దకు వచ్చి తమను తాము వారి (అ)కు పెద్ద ప్రశంసకర్త అని చెప్పుకొనెను. మౌల్వీలతో వివిధ విశ్వాసములను ఒప్పించుటకు తమ దృష్టిలో వివిధ రకాల సలహాలు ఇవ్వడం మొదలు పెట్టెను. అతని సంభాషణను విని హుజూర్ (అ) ఇట్లనిరి. నా ప్రకటన మానవ ప్రయత్నమైనచో నేను నిస్సందేహంగా ఇలాగే చేసేవాడిని, కాని ఇదంతా అల్లాహ్ ఆదేశముతో

జరుగుతున్నది. అల్లాహ్ తఆలా నాకు తెలిపినట్లే నేను చేస్తుంటాను.

అల్లాహ్ తఆలా తరపున హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సత్యము కొరకు లభించిన సహాయ సహకారముల గురించి హుజూరె అన్వర్ కొన్ని విశ్వాసభరిత సంఘటనలు ప్రస్తావించిన తర్వాత హుజూర్ (అ) ఒక పంక్తిని ప్రవేశపెట్టిరి. వారు (అ) ఇట్లనిరి. అసత్యుణ్ణి నాశనము చేయుటకు అతని అబద్ధమే సరిపోవును. కాని అల్లాహ్ తఆలా వైభవము, అతని ప్రవక్త శుభములను తెలుపుటకు, సాక్ష్యమిచ్చుటకు అల్లాహ్ తఆలా స్వయంగా తన హస్తముతో నాటిన మొక్కను స్వయంగా అతని దేవదూతలు రక్షింతురు. గుర్తుంచుకోండి. అతడు చెప్పినట్లు నా సంస్థ కేవలం వ్యాపారమైనచో ఎన్నడో ఇది నామరూపాల్లేకుండా పోయేది. కాని ఇది దేవుని తరపున అయినందున ప్రపంచం మొత్తం దీనిని వ్యతిరేకించినా ఇది పెరుగును, దేవదూతలు దీనిని రక్షింతురు. కావున వారి (అ) బైఅత్ చేసిన మనమందరము బైఅత్ హక్కులను కూడ చెల్లించవలెను. వారి (అ) సందేశమును ప్రపంచములో వ్యాపింపజేయవలెను. తద్వారా వారు కూడ అల్లాహ్ తఆలా శుభములు, వరములకు వారసులగుదురు. మోసకారులలో కాకుండా విశ్వసనీయులలో మనము పరిగణించబడవలెను. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ కుర్దీ భాషలో వెబ్‌సైట్ ahmadiyya-islam.org/krd ను ప్రారంభిస్తానని ప్రకటించిరి. ఈ వెబ్‌సైట్ ద్వారా కుర్దిష్ భాష తెలిసిన పాఠకులు మొదటి సారి అహ్మదియ్యాహ్ జమాఅత్ విశ్వాసములను తమ భాషలో చదవగలుగుతారు.

ముగింపులో హుజూరె అన్వర్ ప్రపంచ పరిస్థితుల కొరకు దుఆలు చేస్తూనే వుండండని తెలిపినారు. అల్లాహ్ తఆలా ప్రపంచమును వినాశనము నుండి రక్షించుగాక! మానవులకు తెలివి తేటలు ప్రసాదించు గాక! వీరు తమను పుట్టించిన వానిని గుర్తింతురు గాక!

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

| BOOK POST (PRINTED MATTER) | |
|---|---|
| From, | To, |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |